విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 11 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00

## కుటుంబ సమేతంగా వెళ్లి ప్రధానిని కలిసిన ఎంపీ ఈటల



ప్రధాని నరేంద్ర మోడీతో తెలంగాణ బీజేపీ కీలక నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు.సోమవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కుటుంబసమేతంగా వెళ్లి కలిశారు. ఈ నేసథ్యంలో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ రాజకీయ వర్గాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఈటల పేరు ఖరారు అయినట్లు వార్తలు విస్తృతమయ్యాయి. అందుకే అధిష్టానం పెద్దల ఆశీర్వాదాలకు వెళ్లారని చర్చించుకుంటున్నారు. కాగా, ఈ పోస్ట్ కోసం ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్ రావుతో పాటు పలువురు నాయకులు ప్రయత్నం చేయగా.. అధిష్టానం మాత్రం ఈటలవైపే మొగ్గు చూపిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈటలకు ఇస్తే బీసీ సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని బీజేపీ అగ్రనాయకులు భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు.. వరుస విజయాలతో దూసుకుపోతున్న బీజేపీ.. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా వ్యూహాలు అమలు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఇటీవల తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిని బీజేపీ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. మల్క కొమురయ్య, అంజిరెడ్డిలు ఎమ్మెల్సీలుగా గెలుపొందారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజు హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ , సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి , సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు , పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థలు గంగాధర్ , అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ నీటి పారుదల , వ్యవసాయ , విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని , ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని , చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని , సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లడుతూ పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగీరీశుని ఏకాదశి సందర్భంగా
# నవ కలుష పంచామృతాభిషేకాలు



**-కన్నుల పండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఏకాదశి సందర్భంగా సోమవారం రోజు నవ కలుష పంచామృతాభిషేకాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చకులు మేళతాళ మృదంగ మంగళ వాయిద్యాల నడుమ సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.


## కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా
# కలిసిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు అధికారులు చర్చించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు
# స్పీడప్ చేయండి




రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్లను హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ఆ దిశగానే కలెక్టర్లు అందరూ పని చేయాలి. ఇండ్ల నిర్మాణ పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించాలి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కలెక్టర్లదే తుది నిర్ణయం. నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు అర్హులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయకపోతే లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి”అని పొంగులేటి తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగు, తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ మీటింగ్ లో ఎంపీలు కావ్య, బలరాంనాయక్, విప్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మురళీ నాయక్, యశస్విని రెడ్డి, కడియం శ్రీహరి, మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

## ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి




**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. అనంతరం ఆదిత్య పిల్లల ఆసుపత్రి యాజమాన్యమైన డాక్టర్ ఎం ప్రభుతేజ దంపతులను శాలువాతో సన్మానించి, వైద్యరంగంలో మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగ మున్నయ్య, డాక్టర్ ఆకుల నరేష్ బాబు, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ లింగం, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారామ్,బాను,యాదగిరి, శ్రీకాంత్, ఆసుపత్రి యాజమాన్యం ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 10 మన వార్త జిల్లా ప్రతి నిధి అంతోని** :స్త్రీల విద్యభివృద్ధి హక్కుల కోసం కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,భారత దేశం లోని తొలి చదువుల తల్లి,రచయిత్రి, ప్రముఖ సంఘసంస్కర్త, సేవకురాలు, సావిత్రి బాయి 128వ వర్ధంతి సందర్బంగా మరియు ప్రముఖ బుద్దిస్ట్ బీ. భోదినాథ్ సహచరురాలు, బీమారపు పూర్ణిమా మొదటి వర్ధంతి సందర్బంగా తెలంగాణ గ్రేట్ మిలీనియం మార్చ్ దే అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ హక్కుల స్ఫూర్తి దినంగా పాటిస్తు అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు ఘనమైన నివాళులు అర్పిస్తుంది.జోహార్లు మహనీయు లకు,జోహార్లు తెలంగాణ అమర వీరుల ఆశయాసాధనలో పోరాడుదాం, ఈ కార్యక్రమంలో జి.రాజయ్య, టి.యాదలయ్య, కే. పి.చందర్,ఐలయ్య,నరసింహ, మూర్తి, సాయి, ఆంథోనీ, శంకుతాల నాయుదు, ముత్యాలమ్మ లక్ష్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## టీ వై ఆర్ ఫౌండేషన్ ఘనంగా తలకొక్కుల రాజు జన్మదిన వేడుకలు



**గజ్వేల్ మార్చి 10, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రముఖ న్యాయవాది. టీ వై ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు తలకొక్కుల రాజు జన్మదిన సందర్భంగా టీవై ఆర్ లైబ్రరీ విద్యార్థి విద్యార్థినిలు మరియు టీ వై ఆ ర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శివసాగర్ ఆధ్వర్యంలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు పండ్లు పంపిణీ చేసి కేక్ కటింగ్ చేసారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా యూత్ సంఘాల అధ్యక్షులు మరియు విద్యార్థులు మాట్లాడుతూ టీ రాజు చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాల గురించి కొనియాడారు వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు వారు స్థాపించినటు వంటి గ్రంథాలయం లో ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఇంకా ఎంతో మంది యువతకు వారు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి టీవై ఆర్ లైబ్రరీ విద్యార్థి విద్యార్థినిలు మరియు టీ వై ఆ ర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శివసాగర్ మరియు చిలాసారం ప్రవీణ్ సాదక్ పాషా ప్రేమ్ కుమార్ శ్రీకాంత్ అజయ్ హరికృష్ణ కిషోర్ మరియు విద్యార్థి సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం



**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**-మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ..**
**రాజన్న సిరిసిల్ల, మార్చి -10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3,ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డిసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగళ్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ మార్చి 10, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ముట్రాజ్ పల్లి రోడ్డు గల డెంటల్ హాస్పిటల్ నిర్మల కిషన్ కుమారుడు డాక్టర్ సాయి చరణ్ డాక్టర్ మానస నూతనగా ఏర్పాటుచేసిన డెంటల్ హాస్పిటల్ సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సాయి చరణ్ వారి సతీమణి మానస ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో వారు పుట్టి పెరిగిన గ్రామానికి సమీపంలో సేవ చేసుకోవాలని ఉద్దేశంతో ప్రారంభించడం జరిగినది డాక్టర్ సాయిచరణ్ మాట్లాడుతూ.హాస్పటల్ అందుబాటులో ఉన్నవి అనేక రకముల దంత సమస్యలకు ఆధునిక చికిత్సలు విరిగిన ముఖం ఎముకలకు శాస్త్ర చికిత్స చిన్నపిల్లలకు ప్రత్యేక ఆధునిక దంతా చికిత్స లేజర్ సర్జికల్ ఎండోడాంటిక్ సింగల్ సెట్టింగ్ రూట్ కెనాల్ ఇంప్లాంట్స్ ఫిక్స్ దంతాలు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి అన్నారు.అనంతరం కిషన్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్యసదుపాయాలతో ఆసుపత్రి సేవలను పొందడంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడం, విశ్వసనీయ సేవలను అందించటమే లక్ష్యంగా డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,రమేష్, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి, షాదుల్లా గౌడ్, ,మాజీ ఉపసర్పంచ్ కొండల్ గౌడ్, రాఘవరెడ్డి, లక్ష్మారెడ్డి, సాగర్ గౌడ్ ,వేణు గౌడ్, ప్రదీప్,నక్క రాములు గౌడ్,సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో మొదటి స్థానంలో దీక్షిత



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ మార్చ్ 10 మన వార్త ప్రతినిధి అంతోని** :తుకారాం గేట్ కి చెందిన దీక్షిత విశాఖపట్నంలో నిర్వహించిన రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో పాల్గొని మొదటి స్థానం సంపాదించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను ఆయన నివాసంలో కలిసి తను సాధించిన మెడల్స్ మరియు సర్టిఫికెట్లు ఎమ్మెల్యేకు చూపించారు . ఈ సందర్భంగా చిన్నారి దీక్షిత ను అభినందించిన ఎమ్మెల్యే తన నియోజకవర్గానికి చెందిన బాలిక ఇంత చిన్నవయసులో సాధించిన విజయాలు ఎంతో గర్వకారణమని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.


## కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం



**-పేద విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్య ...**
**-గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరి...**
**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పిడిచెడ్ లో సిసి రోడ్డు నిర్మాణం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో కుల గణన చేపట్టి బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తుండగా, ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు నిలిచిన వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, పక్కా భవన నిర్మాణాల కోసం రూ 11 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన మేర నిధులు మంజూరీ చేస్తుండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్, లక్షమారెడ్డి, సుఖేందర్ రెడ్డి, రీడెం శ్రీనివాస్ రెడ్డి, అక్కరం యాదగిరి, కర్ణకార్ రెడ్డి అమెరిందర్ రెడ్డి, దప్పు గణేష్, అజ్గర్ మాజీ సర్పంచ్ రాములు, నాయకులు.

## శ్రీ సీతారామ స్వామిని దర్శించుకున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్



**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవాలయం లో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి సోమవారం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రతేజ పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ అందరికి శ్రీ సీతారామ స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ వార్షికోత్సవ వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు హరి పంతులు, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్,నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువ నీటి విడుదలతో దోమలవాగులో జలకల



**-ఎండుతున్న వంటలకు సీతారామ ప్రాజెక్ట కాలువ భరోసా...**
**(బూర్గంపాడు / మనవార్త,10, మార్చి,25)**

సీతారామ ప్రాజెక్టు కాలువ నీటి విడుదలతో బూర్గంపాడు దోమలవాగులో గోదావరి జలాలు గలగల పరుగులు తీస్తున్నాయి. బుర్గంపాడు మండల వ్యాప్తంగా రైతుల విజ్ఞప్తి మేరకు పంట పొలాలు అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ఎండిపోతున్న తరుణంలో సీతారాం ప్రాజెక్ట టేకులచెరువు కాలువ వద్ద 75 (హెచ్. పి )సామర్థ్యం గల మోటర్ ను ఏర్పాటు చేసి దోమలవాగు దిగువకు నీటిని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విడుదల చేసి దాదాపు వెయ్యి ఎకరాల పంట పొలాలకు ఊపిరి పోశారు. దీంతో రైతుల మోకాల్లో చిగురించిన ఆశలు పెట్టిన పెట్టుబడి వస్తదో రాదో తెలియని రైతన్న కష్టాలను తెలుసుకున్న పాయం నేను ఉన్నను,నేను విన్నను అని సీతారాం ప్రాజెక్ట్ కాలువ నీటిని విడుదల చేసి రైతులకు భరోసాను కలిగించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్త రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత తోనే వెనుకబడిన వర్గాలకు సముచిత న్యాయం



**-ముదిరాజుల గొంతు నొక్కుతున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్....**
**-హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్...**
**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కామారెడ్డి బిసి డిక్లరేషన్ తో కాంగ్రెస్ మభ్యపెడుతుండగా, ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలోనే వెనుకబడిన వర్గాలకు సముచిత న్యాయం దక్కుతుందని హైకోర్టు న్యాయవాది, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఉద్యమిస్తు%శీ%డగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మెరుగైన వాటా దక్కేవరకు ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కెసిఆర్ చేపట్టిన సర్వేలో 52 శాతం బీసీలు ఉండగా, మరి సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణనలో 46 శాతానికి తగ్గిపోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్ర జనాభాలో 26 లక్షల ముదిరాజ్ కులస్తులు ఉండగా, వారికి అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని తెలిపారు నామినేటెడ్ పోస్టులతో పాటు ఎమ్మెల్సీలు, మంత్రి పదవులు, ఎమ్మెల్యేల్లో అవకాశం అంతంత మాత్రమేనని నిలదీశారు. అంతేకాకుండా చిరకాల వాంఛ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుండి బిసి ఏ మార్పుకు సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలు చైతన్యవంతులై బీసీ నినాదాన్ని ఉధృతం చేయడం, బీసీలకు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత గొంతు కలపడంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగిరాక తప్పదని హెచ్చరించారు. అంతే కాకుండా ముదిరాజులకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై హక్కులు కల్పిస్తూ చర్యలు తీసుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కే దక్కుతుందని వివరించారు.

## నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ మార్చు 10) మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల ఆధ్వర్యంలో నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు, చీర సారే అందజేశారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని అందులో భాగంగా రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ టోట శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగని ఐలయ్య



**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జగదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగని ఐలయ్య సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం జంగాని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ తాను పార్టీలో చేరుతున్నారని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీ మహదేవ్ ఫాషన్స్ షాప్ ప్రారంభించిన పల్లవి ప్రశాంత్



**గజ్వేల్ మార్చు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ బస్టాండ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహదేవ్ ఫ్యాషన్ షాప్ ను సోమవారం బిగ్ బాస్ ఫేం పల్లవి ప్రశాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా పల్లవి ప్రశాంత్ మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించాలని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహదేవ్ ఫ్యాషన్ షాప్ యజమాని స్వామికి అభినందనలు తెలిపారు, వినియోగ దారుల మన్నన పొందుతూ వ్యాపారాన్ని కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందాలని అన్నారు,గజ్వేల్ వ్యాపారానికి అనుకూల ప్రాంతం అని, యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించాలని ఎమ్మార్వోకు ఎంపీడీవోకు వినతి పత్రం



**మార్చి 10 మన వార్త ప్రతినిధి**
**-వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్...**

వెల్దండ:నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో మురికి నీటి సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కాలువలు నిర్మాణం చెదురుపల్లి గ్రామానికి కలగానే మిగిలింది.రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అవసరంకూడాపెరుగుతుంది.అయితే ప్రభుత్వం అందుకు తగ్గ చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది.ప్రధానంగా మురికి కాలువల నిర్మాణాలు లేవు.అండర్ గౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవటంతో మురుగు నీరుకాలువలుఎక్కువైతున్నాయి.దాంతో దోమల భారం ఎక్కువై గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలున్నాయి.దయచేసి స్పందించి గ్రామంలో అండర్ డ్రైనేజీ ను నిర్మించాలని మండల యువ నాయకులు పోలే అశోక్ ఎమ్మార్వోకు మరియు ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వటంజరిగింది.ఎంపీడీఓ,ఎమ్మార్వో దీనిపై సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలోనే అమలు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ మాసంలో దాన ధర్మాలు చేయడం గొప్ప కార్యం




**మార్చి 10 మన వార్తా ప్రతినిధి**
**-కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**
**-ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ..**

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో పేదలకు అభాగ్యులకు దాన ధర్మాలు చేయడం గొప్ప కార్యమని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.రంజాన్ మాసం పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని దర్గా ఏ హాజర్ వద్ద ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్ చిస్తీ కల్వకుర్తి పట్టణంలోని 50మంది నిరుపేదలు, అభాగ్యుల కోసం రంజాన్ కానుకగా సమకూర్చిన నిత్యవసర సరుకులను కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన నిరుపేదలు అభాగ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిరుపేద అభాగ్యుల కోసం ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్ చిస్తి ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్ చిస్తి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పేద ప్రజలకు చేయూతనివ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ ద్వారా ముందు ముందు కల్వకుర్తి పట్టణంలో పేద ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు నయీం,షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, ఎఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాబేర్,యహియాఖాన్, రవిగౌడ్,దున్న సురేష్, పడకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సెమినార్ ఐద్వా..




**మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 10 మన వార్త జిల్లా ప్రతినిధిఅంతోని :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ ఐద్వా మల్కాజ్గిరి మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో జరిగింది అధ్యక్షత ఎస్. నాగమణి వహించడం జరిగింది.ఐద్వా మండల ప్రధాన కార్యదర్శి పి.మంగ మాట్లాడుతూ. మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అధిక ధరలను నియంత్రించాలి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి బస్సులు పెంచాలి అనేక సమస్యలు పరిష్కరించాలని చేయాలని డిమాండ్ చేశారు.ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం.వినోద మాట్లాడుతూ.మార్చి10 భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు బాలిక పాఠశాల వ్యవస్థాపకురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సావిత్రిబాయి పూలే 1831 సం! జనవరి 3న మహారాష్ట్ర లో సహారా జిల్లాలో నయాగాబ్ గ్రామంలో జన్మించారు.ఈమె వివాహం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే తో ఆమె తొమ్మిదవ యేట జరిగింది జ్యోతిరావు పూలే అభ్యుదయ భావాలు ఉన్న వ్యక్తి అవ్వటం వలన ఆయన బాలిక విద్యాభ్యాసం కోసం ఆలోచించి ఆ మార్గంలో తొలి అడుగు తన ఇంటి నుండే మొదలుపెట్టారు.తన భార్య అయిన సావిత్రి బాయి పూలే కి విద్యాభ్యాసం నేర్పించారు.సావిత్రి భాయ్ పూలే మహారాష్ట్రలో మహారా అని దళితకుటుంబంలో జన్మించారు.ఆ దళిత సామాజిక వర్గం అనేక అసమానతలకు అగ్ర కులాల వారిచే అవమానాలకు గురి అవుతూ ఉండేది. ఆ అసమానతలను రూపుమాపాలి అంటే విద్య ఒకటే ఆయుధం అని భావించి పూలే దంపతులు 1848 సం లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను ఒక ఇంటి అరుగు మీద ప్రారంభించారు.ఆ కాలంలో అతి చిన్న వయసు నందు ఆడపిల్లలకు వివాహం చేసేవారు దీనివలన ఆరోగ్య సమస్యలు వచ్చి మహిళలు చిన్నవయసులోనే మరణించేవారు ఇది కరెక్ట్ కాదు బాలికలకు కొంత వయసు వచ్చిన తర్వాత వివాహం చేయడం వలన వారు ఆరోగ్యంగా ఉంటారు వారికి పుట్టిన పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సావిత్రిబాయి పూలే ప్రచారం చేయడం జరిగింది.సావిత్రిబాయి పూలే సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. మహిళలు ఉన్నత పదవులు పొందటానికి మహిళలు చదువులు ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్ళటానికి అన్ని రంగాల్లో రాణించటానికి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భం బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు మంచి ఉద్యోగాలు సాధించడమే సావిత్రిబాయి పూలేకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని చెప్పారు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది సావిత్రిబాయి పూలే పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోబి.శోభా,ఎస్.రాజలక్ష్మి లలిత,దీపిక వైష్ణవి పద్మ,లత,సుకన్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్




**-ఆదివాసి అస్తిత్వం కై పోరాడాలని.రాష్ట్ర అధ్యక్షులు పాయం...**
**వెంకటాపురం మార్చి 10 మనవార్త**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘ అత్యవసర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ హాజరై ఈ సందర్భంగా తెలియజేస్తూ. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేంతవరకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పోరాడుతుందని,అలాగే ఏజెన్సీ న్యాయ కళాశాల భద్రాచలం ఏర్పాటు చేసే వరకు ప్రభుత్వం పై దండయాత్ర కొనసాగుతుందని అన్నారు.అలాగే కొన్ని అనివార్య కారణాల వల్ల ములుగు జిల్లా కమిటీని చేర్పులు మార్పులు చేస్తూ, ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్ ఎన్నుకోవడం జరిగిందని,ములుగు జిల్లా జిఎస్పి సంఘ కార్యక్రమం బాధ్యతలు పూర్తిగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ పూనెం ప్రతాప్ తీసుకుంటారని రాష్ట్ర సత్యనారాయణ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం పూర్తి చేయాలి

**-లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి..**
**-అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఆర్డీవోలకు , ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్లకు , మండల ప్రత్యేక అధికారులకు , ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరిలకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపికైన గ్రామాల పంచాయతి సెక్రెటరిలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని ఇండ్లకు సంబదించిన వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్లకు , మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారులు , కృష్ణారెడ్డి , డిఆర్డివో నాగిరెడ్డి , శేఖర్ రెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్ , హౌసింగ్ డివై ఈఈలు టి. నాగేశ్వర రావు , ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

**-అధికారులకు సూచించిన అడిషనల్ కలెక్టర్..అదనపు కలెక్టర్..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ లతో కలసి సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 60 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 40 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5 , మున్సిపాలిటీ 4 , ఏ.డి హ్యాండ్లూమ్ 2 , జిల్లా పంచాయితీ 2 , హౌసింగ్ , ఏడి మత్యశాఖ , వ్యవసాయ , శిశు సంక్షేమ , జిల్లా మార్కెటింగ్ , ఎస్సీ ట్రాన్స్ కో , వైద్యశాఖ , కు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దుష్ప్రచారాలు మానుకోవాలి

**-భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..మీరు ఒక బాధ్యత గల సెంట్రల్ క్యాబినెట్ మినిస్టర్ గా ఉన్న మిమ్మల్ని చూస్తుంటే మీ తోటి ఎంపీ బండి సంజయ్ లా మాట్లాడుతూ తానల ప్రవర్తిస్తూ తన స్టైల్ లో మాట్లాడుతూ వారి బాటలో నడుస్తున్నట్టు కనబడుతుంది. నిన్న భారతదేశం కప్పు గెలిచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు చేసుకుంటురు. ట్యాంక్ బండ్ పై కూడా చాలామంది యువత చేరి అక్కడ కూడా విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నా విషయాన్ని మనం గమనించాం. దిల్?సుఖ్?నగర్ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ నీ కంట్రోల్ చేయడానికి పోలీసులు తీసుకున్నటువంటి చర్యను తప్పుపడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి క్రికెట్ గెలవడానికి ఇంట్రెస్ట్ లేదని దుష్ప్రచారం చేస్తున్నారు. మీరు ఒక బాధ్యత గల వ్యక్తిగా ఉ ఒడి కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారాలను చేయడాన్ని తప్పు పడుతున్నాం.మీరంటే మా పార్లమెంట్ సభ్యులందరికీ మాకు చాలా గౌరవం..మీరు ఇలాంటి చిల్లర మల్లర రాజకీయాలు చేసి , పనికి రాని విషయాలను , వాస్తవాలు లేని మాటలు మాట్లాడటాని మేం తీవ్రంగా ఖండిస్తున్నమని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# రాజన్న సేవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్...



**వేములవాడ మార్చి 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రోజున రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు.అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వారి వెంట ఫోటోకాల్ ఏఈఓ జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ లు ఉన్నారు.

# రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి



**గంభీరావుపేట మార్చి 10 మన వార్తా ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయం జిల్లా ఇన్చార్జ్ విద్యాధికారి జనార్దన్ రావు సందర్శించారు. ఆలయంలో స్వామివారిను కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి దేవాలయ చరిత్రను తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాల్రెడ్డి బాలకిషన్ తదితరులు ఉన్నారు.

# మోడీ నాయకత్వంలో శ్రీకృష్ణ జన్మాస్థానాన్ని నిర్మిస్తాం....

**-ఆస్తిత్వాలను పునరుద్ధరించడమే బిజెపి పార్టీ లక్ష్యం..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీసీ వర్గానికి చెందిన తనకు జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చిన అధిష్టానానికి , జిల్లా బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జిల్లాలోని కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయడానికి నేను రెడీగా ఉన్నాను..నాతో నడిచేది ఎవరు.. పార్టీ బలోపేతానికి కృషి చేసేది ఎవరని తనదైన చెలిలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని విజయపథంలో నడిపిస్తానన్నారు. భువనగిరి ఖిల్లాపై కాషాయం జెండా ఎగురవేస్తానని , భువనగిరి నియోజకవర్గంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు సాయి శక్తులకు కృషి చేస్తానన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారిని ఆదరించి అధికారం ఇవ్వగలిగేది మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీకే సాధ్యమవుతుంది. సామాన్య కార్యకర్తలను సైతం జిల్లా అధ్యక్షులుగా , కేంద్ర మంత్రులుగా , రాష్ట్రపతులుగా చేయగలిగేది బిజెపి పార్టీ ఒక్కటేనని యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా సోమవారం రోజు ఊట్కూరి అశోక్ గౌడ్ జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేను ఒక సామాన్య కార్యకర్తనని , వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని ,కార్యకర్తలు ఎక్కువగా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని , వారందరిని సమన్వయం చేసుకొని , ముందుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ఒక సిద్ధాంతానికి , క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తున్న పార్టీ అని , ఈ పార్టీని అంతం చేయడానికి ఐ ఎస్ ఐ ఏజెంట్లు , కాంగ్రెస్ పార్టీ , కమ్యూనిస్టులు , నయీమ్ మొదలైన వారంతా ఎన్నో ఇబ్బందుల పాలు చేశారని , మన నాయకులను పొట్టన పెట్టుకున్నారని , అయినా ప్రాణం పోయినా పార్టీని వీడమని ,క్రమశిక్షణతో పనిచేసి , ఇవాళ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం సంతోషించదగిన విషయం అన్నారు. అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తారని నమ్మకం మాకు కలిగిందని ఈ సందర్భంగా కాసం తెలిపారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ ను పలువురు శాలువాలతో , పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ముందుగా భువనగిరి పట్టణ సాయిబాబా గుడి దగ్గర నుంచి , బిజెపి పార్టీ కార్యాలయం వరకు బిజెపి కార్యకర్తలు అశోక్ గౌడ్ తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , పోతంశెట్టి రవీందర్ , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , వేముల అశోక్ , పడాల శ్రీనివాస్ , వట్టిపల్లి శ్రీనివాస్ , గుజ్జ సోమ నరసయ్య , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి (బుల్లెట్) మాధురి , భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ సూర్పి లావణ్య , భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , ఉపాధ్యక్షులు రత్నపురం శ్రీశైలం , చందుపట్ల వెంకటేశ్వర్లు , లింగ స్వామి , బిజెపి జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాండ్ ఛాంపియన్ షిప్ ని కైవసం చేసుకున్న సైమా అకాడమీ క్రీడాకారులు




**గంభీరావుపేట మార్చి 10 మన వార్త ప్రతినిధి**

ఆదివారం స్థానిక ఎం. బి. గార్డెన్స్ పెద్దపెల్లి లో జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫు మరియు కరాటే ఛాంపియన్షిప్ 2025 లో రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట కి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు అండర్ 10,12,14 విభాగం లో ఇండివిజువల్ కటాస్, గ్రూపు కటాస్, వెపన్ కటా విభాగాలలో 18 బంగారు 1 వెండి పథకాలు సాధించి గ్రాండ్ ఛాంపియన్ షిప్ ని కైవసం చేసుకున్నారు అని అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ విక్రమ్ తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కరీంనగర్ గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, అకాడమీ గ్రాండ్ మాస్టర్ విద్యాసాగర్, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ యాదగిరి, వివిధ పాఠశాలల ప్రధానొపధ్యాయులు, పి. ఈ. టి.లు, యోగ కోచ్ దేవయ్య, అథ్లెటిక్స్ కోచ్ జంపన్న, అభినందించారు.

# 08 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**మార్చి 10 మన వార్తా ప్రతినిధి**

**-ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్..**




కల్వకుర్తి వెల్దండ ఉర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగాఅంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరునుమందులు మరియు రికార్డులను పరిశీలించడంజరిగింది.కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు.కల్వకుర్తి వెల్దండ ఉర్కొండ మండల కేంద్రంలోని అదేవిధంగా మండల పరిసర ప్రజలు అందరూ కూడా 108 సేవలనుఉపయోగించుకోవాలని ఆయన పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్ మహేష్ గణేష్ మారుతి పైలట్ అశోక్ భీమయ్య సాయిబాబు పాల్గొన్నారు.

# విద్యకుచేయూతనిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వందనాలు

**మార్చి 10 మన వార్తా ప్రతినిధి**



వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం ఏ అజీజ్. కల్వకుర్తి నియోజకవర్గంలో సమీకృత గురుకులాలకు 200 కోట్లు మంజూరు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి 200 కోట్లు కేటాయిస్తూ తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్మాతకమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారనీ. కుల మత వైశమ్యాలు తొలగిపోవాలనిఅందరికీ సమాన విద్య అందించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని.రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సమీకృత గురుకుల పాఠశాలల క్యాంపస్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ. తోపాటు.ఆర్థికంగా. వెనుకబడిన.వర్గాల కోసం నాలుగు గురుకుల పాఠశాలలుంటాయని వివరించారు.సమీకృత గురుకుల పాఠశాల క్యాంపస్ విస్తీర్ణం గరిష్టంగా 25 ఎకరాల్లో ఉంటుందనిఈ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణలతో కూడిన డిజిటల్ విద్యను అందించేలా ప్రభుత్వం కార్యాచరణరూపొందుతుందని ఎం ఏ అజిత్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కృషి వల్ల ప్రతి పాఠశాలలోవిద్యార్థులకుఅవసరమైనప్రయోగశాలలుగ్రంథాలయాలు, మినీ యాంప్లి థియేటర్, క్రీడా ప్రాంగణంఉండేలా డిజైన్ చేసినట్లు తెలిపారు. పేద బడుగు బలహీన.సామాన్య మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినవిద్యనుఅందించేందుకుసమీకృతగురుకులాలను నిర్మిస్తున్నామని చెప్పారు.ఇవి దేశంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉంటాయన్నారు. ఈ స్కూళ్లలో చదివే విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా సెల బస్.నురూపొందించనున్నరునిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బట్టి విక్రమార్క కిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. కృతజ్ఞతలు తెలిపారు.